Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 125 | Saturday 17.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 125 | గురువారం 17. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్: 9440815774





రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం...

# అందించండి

- రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి... 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన సీఎం చంద్రబాబు
- నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామన్న సీఎం
- స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలని కోరిన చంద్రబాబు
- 16వ ఆర్థిక సంఘానికి స్వయంగా స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు
- అమరావతికి రూ. 47,000 కోట్లు అవసరం: సీఎం చంద్రబాబు
- వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంస
- ప్రధానికి వివరించారా అని ఆరా తీసిన అరవింద్ పనగారియా
- రానున్న రోజుల్లో వాట్సాప్ ద్వారానే 1000 సేవలు అందిస్తామన్న సీఎం
- వాట్సాప్ గవర్నెన్స్‌కు హ్యాట్సాఫ్ చెప్పిన ఛైర్మన్, కమిషన్ సభ్యులు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని పేర్కొన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించారు.

**ఆర్థిక సంఘానికి సాదర స్వాగతం..**

రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం-బనకచర్ల అనుసంధాన మిగతా 2 లో

ఇకనైనా సోయి...

## తెచ్చుకోండి..

సీఎం రేవంత్‌కు కేటీఆర్ విసుర్లు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ హృదయపూర్వకంగా స్వాగతం తెలుపుతోందన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమన్నారు. వన్యప్రాణుల మిగతా 2 లో

ఆవులన్నీ...

## పుష్టిగా ఉన్నాయి

గోశాలను వైసీపీ రాజకీయాలకు వాడుకోవడం కరెక్ట్ కాదని విమర్శ



తిరుమల, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తిరుమలలోని ఎస్వీ గోశాలలో వందకు పైగా ఆవులు మరణించాయంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. భూమన వ్యాఖ్యలను కూటమి నేతలు ఖండించారు. ఈ క్రమంలో తిరుమల గోశాలను సీపీఐ నారాయణ పరిశీలించారు. గోవుల ఆరోగ్య పరిస్థితి, దాణాపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీ గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం ఎక్కడా లేదని సీపీఐ నారాయణ అన్నారు. ప్రతినిత్యం మిగతా 2 లో

మూఢ విశ్వాసాలపై పోరాడిన...

## విప్లవ యోధుడు కందుకూరి

: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సమాజంలోని దురాచారాలు, మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు మిగతా 2 లో

సాధారణ భక్తుల దర్శనాలకే...

## తొలి ప్రాధాన్యం..

- ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ సాధనలో చందనోత్సవ వేడుక కీలకఘట్టం..
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..


సింహాచలం **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఈ నెల 30వ తేదీన జరిగే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవ వేడుకలో సాధారణ భక్తుల దర్శనాలకే తొలి ప్రాధాన్యం ఇస్తామని, దానికి తగ్గట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపడుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చిన్నపాటి తప్పిదం కూడా జరగకుండా సమష్టి కృషి చేసి వేడుకను మిగతా 2 లో



తెలంగాణలో...

## భారీ వర్షాలు..

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మిగతా 2 లో



త్వరలో రాజకీయాల్లోకి....

## వస్తా : రాబర్ట్ వాద్రా

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** త్వరలో తాను రాజకీయాల్లోకి వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. హర్యానా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణను ఎదుర్కొంటున్నారు. వరుసగా రెండో రోజు ఈడీ అధికారుల ఎదుట విచారణకు హాజరైన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాంధీ కుటుంబంలో భాగం మిగతా 2 లో



# సంపాదకీయం

## ట్రంప్..తిరోగమనం...

ఏది ఏమైనప్పటికీ తమ దేశం నుంచి అధిక సుంకాలను వసూలు చేస్తున్న ప్రపంచ దేశాల నుంచి అదే స్థాయిలో టారిఫ్‌లను వసూలు చేస్తామని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు మడమ తిప్పుతున్నారు. ట్రంప్ టారిఫ్‌లు కేవలం ఆర్థిక సమస్యలతోనే కాకుండా, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్ వంటి సన్నిహిత మిత్ర దేశాలు కూడా ఈ సుంకాల బారిన పడ్డాయి. ఈ దేశాలు ట్రంప్ చర్యలకు ప్రతీకార చర్యలుగా అమెరికన్ ఉత్పత్తులపై సుంకాలు విధించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితి వాణిజ్య యుద్ధాలకు దారితీసి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరిచే ప్రమాదం ఉందని అంటున్నారుతొలుత ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రావాల్సిన ప్రతీకార సుంకాల ఆదేశాలను 90 రోజులపాటు నిలిపివేశారు. ఆ వెంటనే టారిఫ్‌ల నుంచి 20 సెక్టార్ల ఉత్పత్తులకు మినహాయింపు కల్పించారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయాలను గమనిస్తే విషయం ఇట్టే అర్థమవుతున్నదివాస్తవానికి ఇతర దేశాల నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న వస్తువులపై భారీ టారిఫ్‌లను విధించడం వల్ల తమ దేశంలో స్వదేశీ వస్తువుల కొనుగోళ్లు పుంజుకుంటాయని ట్రంప్ భావించారు. అలాగే, అమెరికాలో ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు పుట్టుకొచ్చి, తమ పౌరులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనేది ట్రంప్ ఆలోచన. అందుకే ముందూవెనకా ఆలోచించకుండా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించేశారు. ఈ క్రమంలోనే చైనాపైనా టారిఫ్‌లు వేశారు.ట్రంప్ దెబ్బకు ఇతర దేశాలన్నీ కాళ్లబేరానికి వస్తే, చైనా మాత్రం అమెరికా అధ్యక్షుడికి దీటుగా బదులిస్తూ రావడం, దీంతో ఆ దేశంపై అమెరికా మరింత పెద్ద మొత్తంలో సుంకాలు ప్రకటిస్తూ రావడం చకచకా జరిగిపోయాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'అమెరికా ఫస్ట్ విధానంతో అనేక దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నారు. ఈ చర్యలు అమెరికన్ ఉద్యోగాలను, స్థానిక పరిశ్రమలను కాపాడతాయని ట్రంప్ వాదిస్తున్నప్పటికీ, ఇవి గ్లోబలైజేషన్ యుగానికి ముగింపు పలుకుతున్నాయని పలు దేశాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ టారిఫ్‌లు అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ, దేశాలను స్థానిక ఉత్పత్తులపై ఆధారపడేలా మార్చుతున్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రారంభమైన గ్లోబలైజేషన్ యుగం ఇప్పుడు ముగిసినట్లేనని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ అభిప్రాయపడ్డారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లు అనేక దేశాలను తమ దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, అమెరికా కూడా తన స్థానిక వనరులపై ఆధారపడే అవసరం ఏర్పడుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, భారత్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు ఈ టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు తమ ఆర్థిక విధానాలను సవరించుకుంటున్నాయి.ట్రంప్ తన టారిఫ్ విధానాన్ని సమర్థిస్తూ, అమెరికన్ పౌరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కాపాడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. విదేశీ దిగుమతులపై అధిక సుంకాలు విధించడం ద్వారా స్థానిక తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని, విదేశీ ఉత్పత్తుల ఆధిపత్యాన్ని తగ్గించాలని ఆయన భావిస్తున్నారు. అయితే, ఈ చర్యలు అమెరికన్ వినియోగదారులకు వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తాయని, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తాయని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, చైనా నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ విడిభాగాలపై విధించిన సుంకాలు అమెరికన్ కంపెనీల ఉత్పత్తి ఖర్చులను పెంచుతున్నాయి.రెండు దేశాల మధ్య జరిగిన సుంకాల యుద్ధం పర్యవసానంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపించింది.అంతర్జాతీయంగా నెలకొన్న ఈ గందరగోళ పరిస్థితుల వల్ల మదుపరుల కోట్లాది సంపద ఆవిరైపోయింది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు ఆర్థికమాంద్యం ఛాయలు కనిపించాయి. ట్రంప్ వైఖరిపై ఆయన మద్దతుదారులే బహిరంగంగా పెదవి విరిచారు. దీనికి యావత్ ప్రపంచం సాక్ష్యంగా నిలిచింది. ఇంతా జరిగిన తర్వాత ట్రంప్‌కు తత్వం బోధపడినట్టు అర్థమవుతున్నది.ప్రపంచ దేశాలు ముఖ్యంగా చైనాతో పంతానికిపోతే అమెరికాకే నష్టమన్న విషయాన్ని ట్రంప్ గ్రహించినట్టు తెలుస్తున్నది. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ల విషయంలో అమెరికాకు చైనా అతిపెద్ద సరఫరదారుగా ఉంది. గత ఏడాది లెక్కల ప్రకారం చైనా 88 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను, కంప్యూటర్లను అమెరికాకు ఎగుమతి చేసింది. అమెరికన్లు ఉపయోగించే ప్రతి 10 స్మార్ట్‌ఫోన్లలో నాలుగు, అలాగే ప్రతి మూడు కంప్యూటర్లలో ఒకటి చైనాలో ఉత్పత్తి అయిందే.చైనాలోనే సుమారు 80 శాతం ఐఫోన్లు ఉత్పత్తవుతున్నాయి. వీటిలో 58 శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. దాదాపు 8 బిలియన్ డాలర్ల విలువైన ప్లాస్టిక్ కుర్చీలను చైనా నుంచే అమెరికా దిగుమతి చేసుకుంది. అలాగే, పిల్లల ఆటవస్తువులను కూడా అగ్రరాజ్యానికి పెద్దమొత్తంలో చైనా ఎగుమతి చేస్తున్నది. ఇటువంటి తరుణంలో ఆ దేశంపై పెద్ద మొత్తంలో టారిఫ్‌లు అమలు చేస్తే అంతిమంగా అమెరికన్ల జేబులకే చిల్లు పడుతుంది.ఇప్పటికిప్పుడు అమెరికాలో ఈ వస్తువుల ఉత్పత్తి సాధ్యపడదు. అందుకే ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గినట్టు అర్థమవుతున్నది. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, చిప్‌లు, సోలార్‌సెల్, మెమోరీకార్డులు వంటి ఉత్పత్తులను టారిఫ్‌ల నుంచి అమెరికా మినహాయించింది. ఈ నిర్ణయంతో ఫెంటానిల్‌పై 20 శాతం సుంకం మినహా వేరే ఏ ఇతర సుంకాలు చైనాపై భారం మోపలేకపోయాయి.డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కొత్త ఒడిదొడుకులను సృష్టిస్తున్నాయి. గ్లోబలైజేషన్ యుగం ముగిసి, దేశాలు స్థానిక ఉత్పత్తులపై దృష్టి సారిస్తున్న ఈ సమయంలో, ట్రంప్ విధానాలు అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను శాశ్వతంగా మార్చివేసే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో హాస్యం, విమర్శల మధ్య, ఈ టారిఫ్‌లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తును ఎలా రూపొందిస్తాయనేది ఆసక్తికరంగా మారింది.

# రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం...

ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరణ ఇచ్చారు.

**గత ప్రభుత్వంలో ఐదేళ్లూ తీవ్ర నష్టం..**

2019 తరువాత నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని సీఎం వివరించారు. గత 10 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు ప్రజెంటేషన్ ద్వారా సీఎం వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం అందించాలని సీఎం కోరారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా కేంద్రం కేటాయింపులు జరిపేలా సిఫార్సులు చేయాలని సీఎం విన్నవించారు.

**పనగారియా సేవలు ఎంతో విలువైనవి..**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన దేశానికి చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. పనగారియా నీతి ఆయోగ్‌లో పని చేసిన సమయంలోనే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించారు. దేశంలో ఉన్న ఇతర జాతీయ ప్రాజెక్టుల పురోగతి మందగించడంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని సిఫార్సు చేశారు. వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నాను" అని సిఎం అన్నారు.

**మోదీ నాయకత్వంలో దేశ ముఖచిత్రం మారుతోంది..**

"ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం. 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు.

**నాలుగు సార్లు సీఎంగా చేసినా ఇన్ని సవాళ్లు చూడలేదు..**

"నేను ప్రస్తుతం నాలుగో సారి సీఎంగా ఉన్నాను. కానీ ఇన్ని సవాళ్లు, ఇన్ని ఆర్థిక కష్టాలు ఎప్పుడూ చూడలేదు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకత్వానికి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అప్పుల కోసం గత ప్రభుత్వం తహసీల్దార్ ఆఫీస్ లు కూడా తాకట్టు పెట్టింది. 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టింది. ఇలాంటి సమస్యల నుంచి బయటకు వచ్చి రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి బ్యాలెన్స్ చేసుకుంటూ సుపరిపాలన అందిస్తున్నాం. ఇలాంటి సమయంలో ఈ రోజు మేం నిలబడేందుకు, ముందుకు వెళ్లేందుకు మీరు సాయం చేస్తే...రేపు పుంజుకుని మాకున్న బలం ద్వారా అనూహ్య విజయాలు సాధిస్తాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో మా వంతు పాత్ర పోషిస్తాం. తద్వారా దేశ నిర్మాణంలో ముఖ్యమైన రాష్ట్రంగా నిలుస్తాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు, ఉద్యోగ కల్పనకు అవసరమైన పెట్టుబడులు సాధించేందుకు మేం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానంతో మేం పని చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**అమరావతికి రూ. 47,000 కోట్లు అవసరం: సీఎం చంద్రబాబు**

రాజధాని అమరావతికి ఇంకా రూ. 47వేల కోట్లు అవసరమవుతాయని 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాజధానిలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ. 77,249 కోట్లు అవసరం కాగా... వరల్డ్ బ్యాంక్, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్మెంట్ బ్యాంక్ ద్వారా ఫండింగ్ రూ. 31,000 కోట్లు సమకూరాయని తెలిపారు. ఇంకా కావాల్సిన నిధులు రూ.47,000 కోట్లు అని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ అవసరాలు ఇవే..

1. పోలవరం-బనకచర్ల అనుసంధానం
2. తాగునీటి ప్రాజెక్టులు
3. ఐదు పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం) ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంటర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు
4. నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత
5. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు
6. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు... ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫార్సులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

**వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంస**

సీఎం చంద్రబాబు 16వ ఆర్థిక సంఘానికి ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ అంశాలపై వివరణ ఇచ్చారు. అనంతరం ఆయా అంశాలపై ఆర్థిక సంఘం తమ అభిప్రాయాలు చెప్పింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పై ఛైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు ప్రశంసలు కురిపించారు. వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళ్లారా అని సీఎంను పనగారియా అడిగారు. ఇంకా లేదని, వచ్చే నెలలో ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు ఈ ప్రాజెక్ట్‌పై వివరిస్తామని సీఎం తెలిపారు. ప్రభుత్వ సేవలకు కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ వాట్సాప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తీసుకువస్తున్నామని, రానున్న రోజుల్లో 1000 సేవలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం తమను ఎంతో ఆశ్చర్య పరిచిందని, వృద్ధి గణాంకాలపై ఇంత లోతుగా విశ్లేషించడం, కేంద్ర సాయం పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను పనగారియా ప్రశంసించారు. మరోవైపు 30 ఏళ్ల క్రితం తాను హైదరాబాద్ వెళ్లిన నాటికి... నేటికీ ఎంతో అభివృద్ధి చెందిందని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నెజార్జ్ మాథ్యూ అన్నారు. అమరావతి కూడా అదే స్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

# సాధారణ భక్తుల దర్శనాలకే...




విజయవంతం చేసేందుకు సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. సింహాచలం పాతగోశాల వద్ద నూతనంగా నిర్మించిన దేవాదాయ కల్యాణ మండపం సముదాయంలో బుధవారం చందనోత్సవ ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో సహచర మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం సంబంధిత వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**30వ తేదీ తెల్లవారు ఝాము 3.00 గంటల నుంచే దర్శనాలు..**

చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 3.00 గంటల నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయని దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి ప్రకటించారు. 1.00 గంటకు సుప్రభాత సేవతో పూజా క్రతువులు మొదలవుతాయని, 3.00 గంటలకు ఆలయ వ్యవస్థాప ధర్మకర్త తొలి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. 3.30 నుంచి 4.00 గంటల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అనంతరం తితిదే వారు పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. 4.15 నుంచి 4.30 గంటల లోపు మొదటి స్లాట్ వీఐపీ దర్శనాలు మొదలవుతాయని వివరించారు. 4.00 గంటల నుంచి రూ.1,000 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి దర్శనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. వీఐపీ టిక్కెట్లు 2500 వరకు మాత్రమే ఇస్తున్నామని, ప్రొటోకాల్ దర్శనాల్లో భాగంగా ఒక పాస్ పై సంబంధిత కుటుంబ సభ్యులను ఆరుగురి వరకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. రూ.1500 టిక్కెట్ కొనుగోలు చేసిన భక్తులు భోగమండపం నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. అంతరాలయ దర్శనాలు ఉండబోవని స్పష్టం చేశారు. సంప్రదాయం ప్రకారం 29వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు సాధారణ దర్శనాలు నిలిపివేస్తామని, చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 1.00 గంట నుంచి ఇతర ప్రక్రియలు, దర్శనాలు మొదలవుతాయని మంత్రి వివరించారు. 30వ తేదీ ఉదయం 3.00 నుంచి రాత్రి 7.00 గంటల వరకు దర్శనాలు ఉంటాయని, 7.00 గంటల సమయం కంటే ముందుగా క్యూలైన్లలో ఉన్నవారికి ఎంత టైమ్ అయినా దర్శనాలు చేయిస్తామని తెలిపారు. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు.

**భక్తులకు ఉచిత అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం.**

చందనోత్సవం రోజు దర్శనాలకు వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు ఏర్పాట్లు చేయాలని, చిన్న పిల్లలకు పాలు సమకూర్చాలని సూచించినట్లు చెప్పారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో సంతృప్తికర స్థాయిలో దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దేవాదాయ, రెవెన్యూ, హెూం శాఖ అధికారులు శ్రద్ధ వహించి వేడుకలను విజయవంతం చేసేందుకు కంకణం కట్టుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చందనోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా భావించిందని, ఆ మేరకు చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే మంత్రుల బృందాన్ని పంపించిందని గుర్తు చేశారు. అనుభవం కలిగిన అధికారులను నియమిస్తామని చెప్పారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ సాధనలో చందనోత్సవం కీలకఘట్టం కానుందని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని, హైందవ ధర్మాన్ని కాపాడుతూ దేవాలయాల పరిధిలో జరిగే అన్ని వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

**పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి వచ్చే అవకాశం..!**

రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి సతీసమేతంగా విచ్చేయనున్నారని దేవాదాయ శాఖ మంత్రి చెప్పారు. అధికారిక సమాచారం అందిన తర్వాత అందరికీ తెలియపరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చందనోత్సవానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఇలాంటి ఘటనలే ఉదాహరణగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు.

**పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం : జిల్లా కలెక్టర్**

సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ చందనోవ్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. నాలుగు రకాల క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడికక్కడ హెూల్డింగ్ పాయింట్లు పెడుతున్నామని, ఎండ వేడిమి తగలకుండా షామియానాలు వేస్తున్నామని, రోడ్డుపై వైట్ పెయింట్ వేయిస్తున్నామని చెప్పారు. టిక్కెట్ల విషయంలో గందరగోళం లేకుండా బార్ కోడ్, హెూలో గ్రామ్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాధారణ భక్తులను తరలించేందుకు 45 ఆర్టీసీ బస్సులను, మరొక 40 మినీ బస్సులు, ఇన్నోవా కార్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అనుకోని రీతిలో వాహనాలు నిలిచిపోయినట్లయితే వాటిని తరలించేందుకు 5 క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అవసరమైనన్ని పార్కింగ్ ప్రదేశాలను గుర్తించామని, అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించి చర్యలు

## ఇకనైనా సోయి...

పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం ఇదన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పర్యావరణ పరిరక్షణకు గొప్ప ఊతమని చెప్పుకొచ్చారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని కాపాడి, హైదరాబాద్ భవిష్యత్తు కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా బీఆర్ఎస్ స్వాగితిస్తోందన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ తమ పార్టీ వాదనను బలపరుస్తోందన్నారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను మంత్రి పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారారని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి, పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## త్వరలో రాజకీయాల్లోకి....

కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ప్రజల కోసం నిత్యం పోరాడే గాంధీ కుటుంబంలో తాను భాగమని అన్నారు. దాని కారణంగానే తనను, తన కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కూడా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని గుర్తు చేశారు. బీజేపీ తమను ఎంతగా ఇబ్బంది పెడితే అంతలా తాము బలపడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎదురయ్యే ప్రతి సవాలును ఎదుర్కొని ముందుకు సాగుతామని వాద్రా అన్నారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపే వారిపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థలను దుర్వినియోగం చేస్తే, ఆ సంస్థలను ప్రజలు విశ్వసించరని ఆయన అభిప్రాయపడ్డారు. తాను బీజేపీలో ఉండి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని వ్యాఖ్యానించారు. ప్రజలు తనతో ఉన్నారని, త్వరలో రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో హర్యానా ప్రభుత్వం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. విచారణలో భాగంగా ఈడీ ఇప్పుడు అడుగుతున్న ప్రశ్నలకు తాను 2019లోనే సమాధానం ఇచ్చానని తెలిపారు. మళ్లీ ఇప్పుడు అవే ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

## ఆవులన్నీ...

గోవులను వైద్యులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గోవులకు కావాల్సినంత దాణా ఉందని... ఆవులన్నీ పుష్టిగా ఉన్నాయని తెలిపారు. గోశాలను వైసీపీ రాజకీయాలకు వాడుకోవడం కరెక్ట్ కాదని అన్నారు. టీటీడీ గౌరవం తగ్గేలా మాట్లాడవద్దని సూచించారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని... ఆయనను సస్పెండ్ చేయడం కాదు, విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో గోవులకు పురుగుల దాణా పెట్టారని మండిపడ్డారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి హరినాథరెడ్డి కమీషన్లు తీసుకునేవారని ఆరోపించారు.

## తెలంగాణలో...

మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నిన్న నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల చక్రవాత ఆవర్తనం.. ఈ రోజు బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. అయితే ఈ వర్షం ఆగగానే.. మళ్లీ ఎండలు యథావిధిగా వచ్చేశాయి. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోవడంతో.. ప్రజలు ఓ విధమైన అసౌకర్యానికి గురవుతున్నారు. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలును తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది.

## మూఢ విశ్వాసాలపై పోరాడిన...



జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్త్రీ అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు వీరేశలింగం పంతులన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజమండ్రిలో 1848 ఏప్రిల్ 16న జన్మించిన కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చారని, బాలికలకు పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడుతూ, అణగారిన పిల్లలను అగ్రవర్ణాల పిల్లలతో కలిపి ఉచితంగా విద్యాబోధన చేసేవారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, వితంతు పునర్వివాహాలను జరిపించారన్నారు. తెలుగు సాహిత్యానికి కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని సేవ చేశారని మంత్రి కొనియాడారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయిందన్నారు. సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు 130 కి పైగా గ్రంథాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర , సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్యమైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా కందూరి వీరేశలింగం పంతులు పేరుగాంచారన్నారు. కందుకూరి ఆశయ సాధనే లక్ష్యంగా అందరమూ కృషి చేద్దామన్నారు. నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని, ఆయన ఆశయాలే వారికి లక్ష్యం కావాలని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## సప్తగిరి ప్రసాద్ ను .....
# పరామర్శించిన ఎమ్మెల్యే అమర్



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 16: సినీ నటుడు సప్తగిరి ప్రసాద్ ను పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పరామర్శించారు. సప్తగిరి ప్రసాద్ తల్లి చిట్టెమ్మ ఇటీవల మృతి చెందారు. తిరుపతిలోని సి ఎస్ కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగిన సంస్మరణ కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. సప్తగిరి ప్రసాద్ తో పాటు వారి కుటుంబీకులను వారిరువురు పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వారి మాతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## గురువులు అందించే .....
# విద్య విద్యార్థులకు ఎంత విలువైనది



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 16: గురువులు విద్యార్థులకు అందించే జ్ఞానం విలువ. ఎంతో గొప్పదని.. సమాజంలో గురువు పాత్ర చాలా కీలకమైనదని ఎంఈఓ లు సిద్ధరామయ్య.. పోకల తాతయ్య అన్నారు చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయులు పదవి విరమణ చెందుతున్న ఆంజనేయులు మరియు మంజుల దంపతులను హెచ్ఎం శ్రీవాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పోతంశెట్టి రమేష్.. జిల్లా కార్యదర్శి రహమత్ భాష.. ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మొగిలయ్య మృతి



ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 16: వడదెబ్బతో మొగిలయ్య మృతి చెందిన సంఘటన ఎస్ఆర్ పురం మండలం కటికిపల్లిలో చోటు చేసుకున్నది స్థానికుల కథనం మేరకు కటికపల్లి గ్రామానికి చెందిన మొగిలయ్య 65 సంవత్సరాలు గ్రామ సమీపంలో ఆవులు మేపుతుండగా ఎండ వేడిమి కి తట్టుకోలేక స్పృహతప్పి పడిపోయారు. స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు ప్రభుత్వం మొగిలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి....
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**నారాయణస్వామి నీకు వయసు అయిపోయింది**
**గుడి దగ్గర ప్రసాదం తిని కాలం గడిపేయండి..**
**ఎమ్మెల్యే డాక్టర్ థామస్**



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 16: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు బుధవారం ఎస్ఆర్ పురం మండలం జంగాలపల్లి నుంచి 52 కనికాపురం వరకు సుమారు 75 లక్షలతో బీటి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ జంగాలపల్లి నుంచి ఎల్లం పల్లి వరకు సుమారు 30 సంవత్సరాలుగా 108 వాహనాలు వచ్చేవి కావు అలాగే విద్యార్థులు కళాశాలకు వెళ్లి విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు వెళ్ళుటకు నాన్న అవస్థ పడుతూ వెళ్లేవారు. ఈ రోడ్డు మార్గం కూటమి ప్రభుత్వంతో పూర్తవడం తో గ్రామస్తులకు కల నెరవేరిందని తెలి పారు. అనంతరం నారాయణ స్వామి పై ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హాట్ కామెంట్ చేశారు మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి నీకు వయసు అయిపోయింది, ఎక్కడైనా గుడి దగ్గర కూర్చొని ప్రసాదం తింటూ జీవితాన్ని గడిపేయండి, నీవు అధి కారంలో ఉన్నప్పుడు చెట్లు నరికే సంస్కృతి నేర్పించింది నువ్వే బాలగంగానపల్లెలో 200 మామిడి చెట్లను వైసీపీ అధికారంలో చెట్లు నరికించావు నారాయణస్వామి రా దమ్ముంటే డిబేట్లో కూర్చో వైసిపి అధికారం లో ఉన్నప్పుడు నువ్వు ఎర్రచందనంఅక్రమ రవాణా ప్రోత్సహించలేదా గంజాయి ప్రోత్స హించలేదా అని నారాయణస్వామిని గాటుగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ విమర్శిం చారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒక రు భూమిని మరొకరికి తారుమారు. చేసిం ది మీరు కదా అని ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ డాక్టర్ థామస్ ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమ నేని జయశంకర్ నాయుడు మండల ఉపా ధ్యక్షుడు నిరంజన్ రెడ్డి జనసేన ఇన్చార్జి యుగంధర్ బిజెపి ఇన్చార్జి రాజేంద్రన్ టిడిపి సీనియర్ నాయకుడు రాజశేఖర్ నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య,బాలాజీ నాయుడు, రెడ్డి ఇరగాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి మూలూరు టిడిపి యువ నాయకుడు సాఫ్ట్వేర్ బాలు,చెరువు ఆయ కట్టుచైర్మన్ ఉమాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి జానీ సాహెబ్ విశ్వనాథ నాయుడు జలంధర్ నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ ఎస్సీ సెల్ ఉపా ధ్యక్షుడు నాగరాజు జనసేన యువనాయ కుడు చందు పైనేని మురళి పైనేని ధనంజ య నాయుడు,డీలర్ లక్ష్మి,పుల్లూరుబాబు, పుల్లూరు సోము,సోమేష్ రెడ్డి,శెట్టి వానత్తం మునిరత్నం రెడ్డి, రామిరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన .....
# షైనింగ్ స్టార్ 2025 అవార్డులను అందజేసిన రాష్ట్ర మానవ వనరుల,ఐటీ మంత్రి నారా లోకేష్

**కుప్పం ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాలకు రెండు రాష్ట్ర అవార్డులు అందజేసిన విద్యామంత్రి నారా లోకేష్**





కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 16: ఇంటర్మీడి స్థాయిలో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్ 2025 పేరుతో రాష్ట్ర ఐటీ మరియు మానవుల మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రస్థాయి టాపర్ విద్యార్థులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో టాపరు విద్యార్థులకు బంగారు పథకాలు మరియు లాప్ టాప్ ల తో పాటు శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు.రాష్ట్ర టాపర్లను మన రాష్ట్ర ప్రభుత్వ అంబాసిడర్లుగా మంత్రి కొనియాడారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మున్ముందు వారి ఉన్నత చదువులకు ప్రభుత్వం సహాయ పడుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా మన కుప్పం లోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో ఇంటర్ లో ఓ ఏ గ్రూపుకు చెందిన విద్యార్థిని వి సుస్మిత (976/1000) సాధించి రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు టాపర్ గా నిలిచారు.ఇదే కళాశాల కు చెందిన ఫిజియోథెరపీ గ్రూప్ కు చెందిన టి శ్రీనివాసులు (952) మార్కులు సాధించి రాష్ట్రంలోని మొదటి ర్యాంకు టాపర్ గా నిలిచారు.ఇద్దరి టాపర్లకు రాష్ట్ర ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఘనంగా సన్మానిం చారు.రాష్ట్రంలోని కుప్పంలోని ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో రెండు ఫస్ట్ ర్యాంకులు సాధించడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి సయ్యద్ మౌలా, ప్రిన్సిపల్ జ్యోతి స్వరన్, ఏజీఎంఓ జగదీష్ బాబు, అధ్యాపకులు ఫక్రుద్దీన్, రిజ్వానుల్లా భాషా, షహీన్ తాజ్, అనిల్,రోజా, అర్చన తదితరులు అభినందించారు.

# ప్రజా సమస్యల పై దృష్టి సారించండి

**కమిటీల ఏర్పాటులో జాప్యం వద్దు- ముఖ్య నేతల సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**





పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 16: ప్రజా సమస్యలపై నాయకులు దృష్టి సారించాలని పలమనేరు శాసన సభ్యుల అమరనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ యూనిట్ క్లస్టర్ మరియు బూత్ ఇంచార్జిలు మరియు ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయా అనే విషయంపై నాయకులకు పూర్తి అవగాహన అవసరమన్నారు. ముఖ్యంగా రేషన్ పంపిణీలో ప్రజలు సమస్య ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అదేవిధంగా తాగునీరు ఇబ్బందులు ఎక్కడైనా ఉన్నట్లయితే నాయకులు గుర్తించి వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇక అదే విధంగా నిజమైన లబ్ధిదారులకు పథకాలు సక్రమంగా అందెలా చూడాలన్నరు. ప్రధానంగా పార్టీకి సంబంధించిన కుటుంబ సాధికారిక సారథి మరియు గ్రామ స్థాయి మొదలు పార్లమెంటు మరియు అనుబంధ కమిటీల నియామకం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, రంగనాథ్, నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్,ఆనంద్, కుట్టిలతో పాటు సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం






కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 16: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు.పులిచెర్ల మండలం కల్లూరు పాళెం అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ మల్లీశ్వరి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భవతులు బాలింతలు.. తీసుకోవలసిన పోషకాహారం. సంపూర్ణ ఆరోగ్యానికి పాటించవలసిన పద్ధతులు తదితర వాటిపై వైద్యాధికారిణి జానకి రావు సమగ్రంగా గర్భవతులు బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భవతులకు పోషకాలతో కూడిన పోషకాహారం కిట్లను అందించారు. గర్భవతులకు అందించే కిట్ లలో మూడు కేజీల బియ్యం ఒక కేజీ పప్పు 500 %ఎత్రీ% నూనె,ఐదు లీటర్ల పాలు 2.5 కేజీల బాలమృతం,రాగి పిండి రెండు కేజీలు, అటుకులు, కేజీ బెల్లం 0.5 కేజీ, ఖర్జూరం 0.5 కేజీ, చికీస్ 0.5 కేజీ అందించడం జరిగింది అన్నారు. గర్భవతులకు పోషకాహార విలువలతో కూడిన పదార్థాలు అందించడం వలన రక్తహీనత లేకుండా తల్లి బిడ్డ సురక్షిత కాన్పు ను ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శారద,ఏఎన్ఎం షబానా. జి. ఎం ఎస్ కె.సారిక,అంగనవాడి కార్యకర్తలు సుధారాణి,అమృత కుమారి,ధనలక్ష్మి, రేఖ,సుజాత,సింధుశ్రీ,శ్యామల,శారద, ఎర్రమ్మ,శ్రీలత,పార్వతి,సరస్వతి, శోభా రాణి,హెల్పర్ సుబ్బరత్న,తదితరులు పాల్గొన్నారు.

# కరుణాకర్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

**టీటీడీ పై అవాస్తవ ప్రచారం సిగ్గుచేటు- ఏపీ వన్నెకుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్**




ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 16: తిరుమల తిరుపతి దేవస్థానంపై టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అవాస్తవాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని, ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని ఏపీ వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ హితవు పలికారు. బుధవారం తిరుచానూరులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన టీటీడీని భ్రష్టు పట్టించిన ఘనత వైసీపీ కే దక్కుతుందని దుయ్యబట్టారు. టీటీడీకి సంబంధించిన గోశాలలో అనారోగ్యంతో పదుల సంఖ్యలో గోవులు మరణిస్తే, కరుణాకర్ రెడ్డి వందలాది గోవులు మరణించాయని గోబెల్స్ ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. నగరి, నిమ్మకూరు, ఒంటిమిట్ట ప్రాంతాలోని గోశాలలో గోవులు లేకపోయినప్పటికీ నిర్వహణ ఖర్చుల పేరుతో 1.78 కోట్లు రూపాయలు స్వాహా చేసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టీటీడీ పారదర్శకమైన పాలన అందిస్తుంటే కరుణాకర్ రెడ్డి తన శిష్యుడు హరనాథ్ రెడ్డిని కాపాడడానికి తెర వెనుక అవస్తావాలు ప్రచారం మొదలుపెట్టారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ సతీమణి తిరుమలకు వచ్చిన సమయంలో డిక్లరేషన్ పై సంతకాలు చేసి శ్రీవారిని దర్శించుకున్నారని, వైఎస్ జగన్ ఒక్కసారి కూడా డిక్లరేషన్ ఇవ్వని పాపాన పోలేదన్నారు. కరుణాకర్ రెడ్డి కూడా క్రైస్తవ మతంకు చెందిన వారని, ఆయన కూడా డిక్లరేషన్ పై సంతకం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కే.జయచంద్ర నాయుడు, బీసీ నేత సాఫ్ట్వేర్ బాలు పాల్గొన్నారు.

# టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించండి

## టిటిడి ఈఓ శ్యామల రావు ను కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 16: సత్యవేడు లో టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించాలని టీటీడీ ఈవో శ్యామల రావు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. బుధవారం మధ్యా హ్నం తిరుపతిలోని టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని టిటిడి ఈఓ శ్యామలరావుకు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్య వేడులో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణా నికి అవసరమైన స్థలం కేటాయించడంతో పాటు పదిరోజులక్రితం భూమిని జాయింట్ సర్వే కూడా చేశామన్నారు.టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు త్వరగా ప్రారం భించి పూర్తి చేస్తే తన ప్రాంత ప్రజలకు ఉప యోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆది మూలం టిటిడి ఈఓ కు విన్నవించారు.తన విజ్ఞప్తికి టిటిడి ఈఓ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.



## ఉత్తమ ఆదర్శ ఉపాధ్యాయులకు.....
# పదవి విరమణ సన్మానం.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 16: వి.కోట మండలంలోని సి యల్లాగరం, మరియు వి కోట బాలికలు ఉన్నత పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయ దంపతులు డాక్టర్ కొఠారి వెంకట రత్నం,డాక్టర్ శాంతకుమారి లకు పదవీ విరమణ సన్మానకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గా ప్రధానోపాధ్యాయులు దామోదర్ నాయుడు ముఖ్య అతిధి గా చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు (వాసు),కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంప్రొఫసర్ డాక్టర్ జి. బాలసుబ్రమణ్యం,తిరుపతి యస్ వి లాకళాశాలవైస్ ప్రిన్సిపాల్ బుట్టి రామచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం లో ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్ర మైనదని. సమాజాఅభివృద్ధి లో ఉపాధ్యాయులుఎంతో కృషి చేస్తున్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ దంపతులు ముప్పై నాలుగు సంవత్సరాలనుండి అటు సాహిత్యరంగంలో కూడా ప్రతిభచూపి మండలానికి మంచి పేరు తేవడం చాలా అనంద దాయకం అనితెలియ జేసారు.పలువురు వక్తలు వీరి సేవల ను కొనియాడారు.మండలవిద్యాశాఖ అధికారులుతో పాటుగా జిల్లా రచయి తలసంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ సహదేవ నాయుడు, ప్రముఖ రచయిత్రి అరుణకుమారి , రిటైర్డ్ వీకోట ఎంఈఓ అర్ముగం, ఆముదా రాణి అన్ని సంఘాల నాయకులు గంటమోహన్,. ఇలియాజ్ బాషా,మదన్ మోహన్ రెడ్డి, జనార్ధన రెడ్డి,జి వి రమణ,స్వామికన్నన్, జయప్ప అనిల్ కుమార్, కుమార్ నిర్మల, యస్ ఎం సీ సభ్యులు, బాస్ రాష్ట్ర నాయకులు దొరస్వామి, శ్రీనివాస్ లు మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు బంధు మిత్రులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు పలువురి వినతి



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 16: తమ సమస్యలను పరిష్కరించాలని కోరు తూ పలువురు బాధితులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని కలిసి విన్నవించారు. తొలుత పలమనేరు ఫుట్ వేర్ అసోసియేషన్ సభ్యులు తమ సమ స్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పట్టణం నందు మొత్తం 42 దుకాణాలు ఉన్నాయని అయితే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారుల వల్ల తమ తీవ్రం గా నష్టపోతున్నామని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఫుట్ పాతులపై విక్రయా లు జరుగుతుండ దంతో తామ తీవ్రంగా నష్టపోతున్నా మని వాపోయారు. ఇప్పటికే ఆన్లైన్ బిజినెస్ ద్వారా తమ వ్యాపారాలు 50 శాతానికి పడిపోయాయని ఇతర ప్రాం తాల వారితో పూర్తిగా నష్టపోతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పై అధికారులతో చర్చించి పట్టణానికి దూరం గా వారు వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధం గా కార్పొరేషన్ రుణాలను అందించి తమ ను ఆదుకోవాలని విన్నవించు కున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకు లు జగా,జాకీర్ రాఘవేంద్ర,కాలేషా తదితరులున్నారు.

**వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి....** వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చొరవ చూపాల ని వీఆర్ఏల సంఘం నాయకులు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. వీఆర్ఏల పై నిబంధనలకు విరుద్ధంగా మోపిన నైట్ డ్యూటీలు,ఇసుక,రైస్ మిల్లుల వద్ద డ్యూటీ లు వెంటనే నిలిపివేయాలని కోరారు. తెలం గాణలో ఇస్తున్నట్లు వీఆర్ఏలు అందరికీ పేస్ కేల్ జీతాలు చెల్లించాలని, డీఏను జీవితంలో కలపాలన్నారు. గతంలో వైసిపి పాలనలో రికవరీ చేసిన డి ఏ నగదును తిరిగి చెల్లించాలని ఇంటర్మీడియట్ విద్యా అర్హతల ఆధారంగా ప్రమోషన్లు అమలు చేయాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వీఆర్ఏల సంఘ నాయకులుతో పాటు, కార్మిక సంఘ నాయకులు ఓబుల్ రాజు పాల్గొన్నారు

## టిడిపి సభ్యత్వంకార్డులు పంపిణీ చేసిన....
# టిడిపి నాయకులు (అప్పు)ముఖేష్



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 16: కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట యూనిట్లో 180 బూత్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అప్పు ముఖేష్ టీఎన్ఎస్ఎఫ్ మునియప్ప వార్డ్ సీనియర్ నాయకురాలు జయలక్ష్మి 15 వార్డ్ అధ్యక్షులు సుకుమార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

